# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 129 | పేజీలు: 6 | వెల: రూ.4/- | మంగళవారం 6 జనవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే ఉదయం)

ఐనవోలు మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.



# బీఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు

## పుట్టినిల్లే చిన్నచూపు చూసింది



### ఘోరంగా అవమానించి బయటకు పంపారు

### రాజకీయ శక్తిగా జాగృతి

### త్వరలోనే పార్టీ విధివిధానాలు ప్రకటిస్తా

### తెలంగాణ నేత కల్వకుంట్ల కవిత

### శాసనమండలి వేదికగా కన్నీరు

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే ఉదయం)

బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేపారు. తన సామాజిక సంస్థ 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ పార్టీగా మారుస్తానని సంచలన ప్రకటన చేశారు. శాసనమండలి వేదికగా కన్నీటి పర్యంతమైన ఆమె, అనంతరం గన్‌పార్కు వద్ద మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. కల్వకుంట్ల కవిత తన సొంత సంస్థ అయిన 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ పార్టీగా మారుస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. శాసనమండలికి రాజీనామా చేసిన అనంతరం, అమరవీరుల స్తూపం సాక్షిగా ఆమె ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు, ప్రజల గొంతుకగా నిలిచేందుకు ఒక కొత్త రాజకీయ శక్తి అవసరం ఉందని, ఆ బాధ్యతను తెలంగాణ జాగృతి తీసుకుంటుంది అని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన కవిత, ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే కక్షగట్టే ధోరణి పెరిగిపోయిందని, తనను ఘోరంగా అవమానించి బయటకు పంపారని ఆరోపించారు. ఈడీ, సీబీఐ కేసుల సమయంలో పార్టీ తనకు అండగా నిలవలేదని, తన సొంత పుట్టిన ఇల్లే తనను చిన్నచూపు చూసిందని వాపోయారు. అందుకే ఆత్మగౌరవం కోసం, ప్రజల పక్షాన నిలబడటం కోసం బంధాలన్నీ తెంచుకుని బయటకు వచ్చినట్లు వివరించారు. కొత్త పార్టీ విధివిధానాల గురించి మాట్లాడుతూ.. సెక్యులర్లు, మావోయిస్టు సానుభూతిపరులు, యువత, నిరుద్యోగులు తనతో కలిసి నడవాలని కవిత పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణే తన లక్ష్యమని, 2029 ఎన్నికల్లో తమ పార్టీ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న జాగృతి జనం బాట యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని, త్వరలోనే పార్టీ పేరు, జెండా మరియు అజెండాను అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ మహిళలను, నిరుద్యోగులను మోసం చేశాయని కవిత విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ శూన్యతను పూరించేందుకే తాను ఈ అడుగు వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, దేవుడి దయతో గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతాం. చట్టసభల్లో తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడుతాం అని ధీమా వ్యక్తం చేశారు.



## సమస్యల కంటే సయోధ్య ముఖ్యం

### జల వివాదాలు, విభజన సమస్యలు కాదు

### తెలుగు రాష్ట్రాలు అగ్రగామిగా నిలవాలి

### ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

గుంటూరు, జనవరి 5 (నమస్తే ఉదయం)

తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారు. ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన, రెండు రాష్ట్రాల మధ్య ఉండాల్సిన బంధం, భవిష్యత్తు లక్ష్యాలపై కీలక ప్రసంగం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలు, విభజన సమస్యల కంటే సయోధ్యే ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిపై ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కాళేశ్వరం కట్టినా నేను ఏనాడూ అభ్యంతరం చెప్పలేదు. గోదావరి జలాలను తెలంగాణ వాడుకుంటే తెలుగు ప్రజలకే మేలు జరుగుతుందని భావించాను అని ఆయన పేర్కొన్నారు. నీటి వినియోగం విషయంలో రాష్ట్రాల మధ్య గొడవలు కాకుండా, వనరులను సమర్థవంతంగా వాడుకోవాలన్నదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. జల వనరుల విషయంలో నదుల అనుసంధానం జరగాల్సి ఉందన్నారు. గంగా - కావేరి నదుల అనుసంధానం జరగాలని, తద్వారా దేశమంతా సస్యశ్యామలం కావాలని చంద్రబాబు కోరారు. తెలుగు రాష్ట్రాలు నీటి గొడవల్లో చిక్కుకోకుండా, పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తెలుగు ప్రజలు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అగ్రగామిగా ఉండాలన్నదే తన తపన అని ఆయన అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే ..మిగతా 2లో

# సినిమా చూసేందుకు బస్సెక్కిన సీఎం రేవంత్

## మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి 'పూలే' సినిమాకు వెళ్లిన రేవంత్





హైదరాబాద్, జనవరి 5 (నమస్తే ఉదయం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మూవీ చూసేందుకు బస్సులో జర్నీ చేశారు. సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన 'పూలే' సినిమాను వీక్షించేందుకు ఆయన బస్సులో బయల్దేరారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ కలిసి శాసనసభ ప్రాంగణం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులో ప్రసాద్ ల్యాబ్స్‌కు బయలుదేరారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలతో సరదాగా మాట్లాడుతూ రేవంత్ ప్రయాణం సాగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించడంతో పోలీసులు మార్గ మధ్యలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. వీవీఐపీలు అందరూ ఒకే బస్సులో సామాన్యుల తరహాలో ప్రయాణించడం ఆసక్తిని రేకెత్తించింది.

సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రీబాయి పూలే ..మిగతా 2లో





## అందరూ లొంగిపోవాలి

### మిగిలింది 17 మందే.. వారిపై రూ. 2.25 కోట్లు రివార్డు

### మావోలపై తెలంగాణ డీజీపీ ప్రకటన

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్ర భద్రత చరిత్రలో ఒక కీలకమైన మైలురాయిని చేరుకోవడానికి పోలీసు శాఖ సిద్ధమైంది. దశాబ్దాలుగా సాగుతున్న సాయుధ పోరాటం, అణచివేత చర్యల తర్వాత, ఇప్పుడు మావోయి స్టులు లేని రాష్ట్రంగా మారేందుకు కొద్ది దూరంలో ఉందని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 17 మంది స్థానిక మావోయిస్టు సభ్యులు మాత్రమే క్రియాశీలంగా ఉన్నారని వారు లొంగిపోతే రాష్ట్రం పూర్తిగా మావోయిస్టురహితంగా మారుతుందని ..మిగతా 2లో



## ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్ లీక్

### మలికిపురంలో ఎగిసిపడ్డ మంటలు

హైదరాబాద్, జనవరి 5 (నమస్తే ఉదయం)

మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ..మిగతా 2లో

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

### శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 5 (నమస్తే ఉదయం)




శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలి పెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం ..మిగతా 2లో

### అమెరికాలో హైదరాబాద్ యువతి

## గోడిశాల నిఖిత హత్య

### చెన్నైలో అర్జున్ శర్మను అరెస్ట్ చేసిన పోలీసులు



హైదరాబాద్, జనవరి 5 (నమస్తే ఉదయం)

అమెరికాలో హైదరాబాద్ యువతి గోడిశాల నిఖిత హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ అర్జున్ శర్మను ఇంటర్‌పోల్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే ..మిగతా 2లో



## ప్రధాని మోడీతో యోగి భేటీ

### యూపీ రాజకీయాలపైనే ఇరునేతల చర్చలు?

న్యూఢిల్లీ, జనవరి 5 (నమస్తే ఉదయం)

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఆయన నివాసంలో సోమవారంనాడు కలుసుకున్నారు. ప్రధానంగా యూపి రాజకీయాలపైనే వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ, 2027లో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు చర్చించారు. ఉత్తరప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై ..మిగతా 2లో

# కాంగ్రెస్ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## 115 మందికి పరీక్షలు, 100 మందికి కళ్లద్దాల పంపిణీ

కూకట్ పల్లి, జనవరి 5 నమస్తే ఉదయం) కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం నేత కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాబాజీ నేత్రాలయ వైద్యుల సహకారంతో ఫతేనగర్ గణేష్ టెంపుల్ వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కంటి సమస్యలతో బాధపడుతున్న ఫతేనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ శిబిరం గొప్ప ఉపశమనాన్ని కలిగించింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఫతేనగర్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం ద్వారా ఆరోగ్య విద్య, అవగాహనకు కూడా వేదికగా నిలిచిందని ఆయన తెలిపారు. పాల్గొన్న వారికి సాధారణ కంటి వ్యాధులు, నివారణ చర్యలు, అలాగే క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించబడిందన్నారు. కళ్లకు వెలుగు, జీవితానికి వెలుగు! ప్రజలందరి కంటి ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఇది



అందరికీ ఒక వరంలాంటిదే," అని నిర్వాహకులు వినయ్ ముదిరాజ్ అన్నారు. ఫతేనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు పెద్ద ఎత్తున కంటి వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో బాబాజీ నేత్రాలయ వైద్యులు డా. సిద్దార్థ్ రెడ్డి, డా. అనిల్ కుమార్ వారి సిబ్బంది హాజరై ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆరోగ్యానికి విటమిన్ 'ఏ' ప్రాముఖ్యతను కూడా వారు వివరించారు. ఈ శిబిరానికి మొత్తం సుమారు 220 మంది ప్రజలు హాజరయ్యారు. వీరిలో 115 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన 100 మందికి డా. సత్యం శ్రీరంగం చేతుల మీదుగా ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశారు.

# ప్రధాని మోడీతో యోగి భేటీ

మొదటి పేజీ తరువాయి...



కూడా ఉభయ నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా యోగి ఆదిత్యనాథ్ కలుసుకుంటారు. ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ జరుగునుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో రాష్ట్ర మంత్రిమండలి విస్తరణ, సంస్థాగత మార్పులు అనేవి ప్రస్తుతం పార్టీ ఎజెండాలో ఉన్నాయి. జనవరి 14–15లో మకర సంక్రాతి పర్వదినం పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు కమిషన్లు, బోర్డులు, కౌన్సిల్స్‌కు కూడా రాజకీయ నియామకాల ప్రక్రియ త్వరలో చేపడతారు. ఇటీవల కాలంలో బీజేపీలో పలు ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను ఇటీవల ఎన్నుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఎన్నుకున్నారు. ఆ పదవికి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ వేశారు. దీనికితోడు పలువురు బీజేపీ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు లక్నోలో కొద్దిరోజుల క్రితం పీఎన్ పాథక్ నివాసంలో సమావేశం కావడం ఆసక్తికరమైంది. కమ్యూనిటీ ఫీస్ట్ (సహభోజ్) కోసం 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, గత డిసెంబర్ 30న యోగి ఆదిత్యనాథ్ లక్నో నివాసంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. మంత్రివర్గంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వంతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వంలో ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిపి 54 మంది మంత్రులున్నారు. గరిష్టంగా 60 మందిని మంత్రివర్గంలో తీసుకోవచ్చు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావచ్చని చెబుతున్నారు.

# సమస్యల కంటే సయోధ్య ముఖ్యం

మొదటి పేజీ తరువాయి...

తెలుగు జాతి అత్యంత శక్తివంతమైన జాతిగా ఎదగాలి. విద్వేషాలతో సమయాన్ని వృథా చేసుకోకుండా, సమైక్యతతో అభివృద్ధి పథంలో పయనిద్దామని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఉండాల్సింది సయోధ్యే కానీ విద్వేషాలు కాదు. జల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి. అభివృద్ధిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోటీ పడాలి తప్ప, ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకోకూడదని చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పినట్లయింది. కృష్ణా జలాల అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను చంద్రబాబుకు రిక్వెస్ట్ చేస్తేనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగిషన్ ఆగిపోయిందని ప్రకటించారు. అదే సమయంలో ఒక్క చుక్క కూడా ఏపీ వాడుకోకుండా చూస్తామని సవాల్ చేశారు. దీంతో రాజకీయ దుమారం రేగింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు జగన్ హయాంలోనే ఆగిపోయిందని ప్రభుత్వం అధికారికంగా ప్రకటన ఇచ్చింది. ముఖ్యమంత్రి మాత్రం ఈ అంశంపై నేరుగా స్పందించలేదు. రెండు రాష్ట్రాలు వనరుల్ని సమర్థంగా వాడుకోవాలన్నదే తన అభిమతమని ఆయన చెబుతున్నారు. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయడంలేదు. గోదావరిపై కొత్త ప్రాజెక్టులు కట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం కడుతున్న ప్రాజెక్టులపై తెలంగాణ నేతలు, రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత వస్తోంది. ఏపీ జల దోపిడీ చేస్తోందని ఆరోపిస్తోంది.

# ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్ లీక్

మొదటి పేజీ తరువాయి...

ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్జీసీ సిబ్బంది ఫైర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి...

# అమెరికాలో హైదరాబాద్ యువతి గోడిశాల నిఖిత హత్య

మొదటి పేజీ తరువాయి...



అతడిపై అమెరికా పోలీసులు అరెస్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నిఘా అధికారుల నుంచి అందిన కచ్చితమైన సమాచారంతో ఇంటర్‌పోల్ పోలీసులు తమిళనాడులో అనుమానితుడిని అరెస్ట్ చేశారు. అతడిని అమెరికాకు అప్పగించేందుకు అధికారిక ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. నిఖిత మృతి వార్త తెలియగానే ఆమె తండ్రి ఆనంద్ కన్నీరుమున్నీరయ్యారు. తన కుమార్తె మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేయాలని అభ్యర్థించారు. ఇక, మీడియాలో వస్తున్నట్లుగా అనుమానితుడు అర్జున్ శర్మ.. తన కుమార్తె మాజీ బాయ్‌ఫ్రెండ్ కాదని తెలిపారు. అతడు చాలా మంది నుంచి అప్పులు తీసుకున్నట్లు చెప్పారు. 27 ఏళ్ల నిఖిత మేరీల్యాండ్‌లో అనుమానాస్పద రీతిలో మృతిచెందిన సంగతి తెలిసిందే. డిసెంబరు 31 నుంచి కన్పించకుండా పోయిన ఆమె మృతదేహాన్ని జనవరి 3న అర్జున్ శర్మ అపార్ట్‌మెంట్‌లో గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు అమెరికా పోలీసులు తెలిపారు. అర్జున్ శర్మనే ఆమెను హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, నిఖిత అదృశ్యంపై జనవరి 2న అర్జున్ స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. అదే రోజున అతడు భారత్‌కు తిరిగి వచ్చినట్లు అమెరికా పోలీసులు గుర్తించారు. అతడిపై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. అర్జున్ శర్మ ఆచూకీ కోసం యూఎస్ ఫెడరల్ ఏజెన్సీలు భారత అధికారులతో సంప్రదింపులు జరిపాయి.

# సినిమా చూసేందుకు బస్సెక్కిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి...

సమాజం కోసం చేసిన త్యాగాలను ఈ సినిమా కళ్లకు కట్టినట్లు చూపించింది. ప్రముఖ దర్శకుడు అనంత్ మహదేవన్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. పూలే పాత్రలో ప్రతీక్ గాంధీ, సావిత్రీబాయి సావిత్రీబాయి పాత్రలో పత్రలేఖ పాల్ నటించారు. వీరిద్దరి నటన చిత్రానికి హైలెట్‌గా నిలిచింది. హిందీ భాషలో రూపొందిన ఈ చిత్రం 2025 ఏప్రిల్ 25న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. జీ స్టూడియోస్, డ్యాన్సింగ్ శివ ఫిల్మ్స్, కింగ్స్ మెన్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మించారు. దేశంలో కుల నిర్మూలన కోసం పూలే చేసిన పోరాటం, ముఖ్యంగా మహిళా విద్య కోసం సావిత్రీబాయి పూలే ఎదుర్కొన్న సవాళ్లను సినిమాలో ఎంతో భావోద్వేగంగా చిత్రీకరించారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం వారు పడ్డ కష్టాలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. సినిమా వీక్షించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పూలే దంపతుల సేవలను కొనియాడారు.

# అందరూ లొంగిపోవాలి

మొదటి పేజీ తరువాయి...

స్పష్టం చేశారు. మిగిలి ఉన్న 17 మంది సభ్యులపై ప్రభుత్వం భారీగా రివార్డు ప్రకటించి ఉంది. వీరి మొత్తం రివార్డు విలువ 2.25 కోట్లుగా ఉందని డీజీపీ వెల్లడించారు. ఈ భారీ రివార్డు ప్రకటించడం వెనుక పోలీసుల వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం వారి పట్టుకోవడానికే కాకుండా ఆ సభ్యులు లొంగిపోయేలా ప్రోత్సహించడానికి, ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించడానికి ఒక శక్తిమంతమైన సాధనంగా పని చేస్తుంది.

ఒకప్పుడు మావోయిస్టు పార్టీకి వెన్నెముకగా ఉన్న తెలంగాణ నేతలు ఇప్పుడు సంఖ్యాపరంగా తగ్గినా కీలక బాధ్యతల్లో ఉన్నారు. డీజీపీ వెల్లడించిన వివరాల ప్రకారం పార్టీ నిర్మాణంలో వీరి పాత్ర చాలా ఉంది. పార్టీ జాతీయ స్థాయి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించే అత్యున్నత విభాగమైన కేంద్ర కమిటీలో తెలంగాణకు చెందిన నలుగురు సభ్యులు ఉన్నారు. తెలంగాణ ప్రాంతీయ కార్యకలాపాలను పర్యవేక్షించే రాష్ట్ర కమిటీలో ఐదుగురు సభ్యులు పని చేస్తున్నారు. డివిజన్ కమిటీ: క్షేత్రస్థాయిలో ఆపరేషన్‌లను నడిపించే ఈ కమిటీలో ఆరుగురు సభ్యులు ఉన్నారు. మిగిలిన ఇద్దరిలో ఒకరు అండర్ గ్రౌండ్‌లో ఉన్నారు. మరొకరు రహస్య కార్యకలాపాల్లో కొనసాగుతున్నారు. ఈ నెట్‌వర్క్‌ను నిశితంగా గమనిస్తున్న పోలీసులు వారి కదలికలను ట్రాక్ చేస్తూ పట్టుబిగించే ప్రయత్నం చేస్తున్నారు. మావోయిస్టులు పూర్తి నిర్మూలన ధ్యేయంగా కేంద్ర చేపట్టిన ఆపరేష్ కగార్ ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. ఈ ఆపరేషన్ గడువు ముగిసేలోపు తెలంగాణను మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చాలని భావిస్తున్నట్టు డీజీపీ తెలిపారు. ఈ ఆపరేషన్ ద్వారా కార్యకలాపాలను అణచివేయడంతోపాటు శాంతియుత మార్గాలను కూడా పోలీసులు అన్వేషిస్తున్నారు.

**లొంగిపోవడమే శ్రేయస్కరం- డీజీపీ సూచన**

17 మంది సభ్యులు హింసను వీడి ప్రధాన స్రవంతిలోకి రావాలని డీజీపీ సూచించారు. లొంగిపోవడం ద్వారా కుటుంబాలతో కలిసి శాంతియుత జీవితాన్ని గడిపే అవకాశం ఉంటుందని, ఇది వారి కుటుంబ సభ్యులలో కూడా సానుకూల ఆశను కలిగిస్తుందని చెప్పారు. ఉన్న కొద్ది మంది మావోయిస్టులు మాత్రం ప్రభుత్వాలతో పోరాటానికే సిద్ధపడుతున్నారు. గడువు దాటిన తర్వాత కూడా తాము ఉనికిలో ఉన్నామని చెప్పేందుకు రహస్య ప్రదేశాల్లో దాక్కొని ఉన్నట్టు పోలీసు వర్గాలు చెబుతున్నారు. ఈ మధ్య కాలంలోనే కీలక నేతలు తెలంగాణ డీజీపీ ఎదుట ఆయుధాలతో లొంగిపోయారు. రహస్య ప్రాంతాల్లో ఉన్న వారు మాత్రం లొంగిపోయేందుకు అంగీకరించలేదు. పోరాటానికే వారంతా మొగ్గు చూపారు. వారి కోసం భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయి. మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టు రహిత దేశంగా ప్రకటించాలని కేంద్రం విస్తృత ప్రయత్నాలు చేస్తోంది.

# దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

మొదటి పేజీ తరువాయి...

అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేట్రింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేట్రింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు. ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్న బమ్మెరకవి

### పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యపు భుజేందర్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05నమస్తే ఉదయం): ఆంధ్ర సారస్వతా పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, అమరావతి నగరంలో జనవరి 3,4,5 తేదీలలో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు తెలంగాణ రాష్ట్రం,జనగామ జిల్లా బమ్మెర గ్రామానికి చెందిన కవి,కళాకారుడు మాన్యపు భుజేందర్ 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో రావాల్సిందిగా నిర్వాహకులు భుజేందర్ ను ఆహ్వానించగా, పాల్గొని "తెలుగు భాషను బ్రతికించుకుందాం " అనే శీర్షికతో అద్భుతమైన కవితా గానం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర సరస్వతా పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కవి సమ్మేళన నిర్వాహకులు కొల్లూరి, రమావతి, కలిమి శ్రీ, ఉమామహేశ్వరరావు,ఈ.వేమన, శ్రీమన్నారాయణ, వీరాస్వామి, తదితరుల చేతుల మీదుగా సన్మానం, సత్కారం, ప్రశంశాలను, ప్రపంచ తెలుగు మహాసభల శాలువా, ప్రశంస పత్రం, మెడల్ ను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్యదర్శి చక్రవాదనుల రెడ్డప్ప, సమన్వయకర్త రామచంద్ర రాజు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతిరాజు, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల( గద్దర్ ), నన్నపనేని రాజకుమారి, మాడుగుల నాగపని శర్మ, జస్టిస్ రమణ, జేడీ లక్ష్మీనారాయణ, గుంటూరు మేయర్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నిమ్మల రామానాయుడు, ఏపీ సాంస్కృతిక సారథి 45



3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో కవితా గానం చేస్తున్న భుజేందర్

దేశాల నాయకులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భుజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలాంటి సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని, తెలుగు భాషను బ్రతికించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మూడవ ప్రపంచ తెలుగు మహాసభ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

### గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసిన డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్, జనవరి 5 నమస్తే ఉదయం) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోగల కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు, అడ్వైజర్ సాజిద్, అడ్వైజర్ రెహ్మాన్, క్యాషియర్ ఖయ్యూం, వైస్ చైర్మన్ నాయుడు, జనరల్ సెక్రెటరీ మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ షఫీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 7 బ్లాక్ లో ఉన్న మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని చూపర్లను ఆకట్టుకునేలా తీరొక్క రంగుతో ముగ్గులు వేశారు. రంగురంగుల ముగ్గుల డిజైన్లతో ముత్యాలముగ్గు, తామరాముగ్గు, నెమళ్ళ ముగ్గు పోటీలు పడి వేశారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో ముగ్గుల పోటీలు ఒక ముఖ్యమైన భాగం అని, ఇవి మహిళలు, యువతులు సంప్రదాయ కళను ప్రదర్శిస్తూ రంగురంగుల, సృజనాత్మక రంగోలీలను వేయడం ద్వారా పండుగ శోభను పెంచుతాయని అన్నారు. ఈ విధంగా ముగ్గులు వేయడం వలన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందుతామని నమ్ముతారని తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ కళను సజీవంగా మహిళలు



ఉంచుతున్నారని అన్నారు. ఇంటి ముందు అందమైన ముగ్గు వేస్తే లక్ష్మీదేవి ఆకర్షితురాలై ఇంట్లోకి ప్రవేశిస్తుందని, సంపద, ఆయురారోగ్యాలు కలుగుతాయని నమ్మకం అని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతకు 2000 వేలు, ద్వితీయ విజేతకు 1500, తృతీయ విజేతలకు 1000 రూపాయల నగదును అసోసియేషన్ సభ్యులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# జిల్లా భౌగోళిక ఉనికిని, రాజకీయ ప్రాముఖ్యతను దెబ్బతీసేలా ప్రయత్నిస్తే ఉద్యమిస్తాం

## రంగారెడ్డి జిల్లా ఉనికి దెబ్బతీస్తే సహించేది లేదు: బీజేపీ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు వినతిపత్రం అందజేస్తున్న రాజేంద్రనగర్ బిజెపి నాయకులు

రాజేంద్రనగర్,జనవరి05నమస్తే ఉదయం)రాజేంద్రనగర్ ప్రాంతాన్ని హైదరాబాద్ జిల్లాలో కలిపి రంగారెడ్డి జిల్లా ఉనికిని దెబ్బతీసే ప్రయత్నం సహించబోమని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ విరమించుకోవాలని అన్నారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును కలిసి జిల్లా పరిణామాలను బీజేపీ బృందం వివరించింది.రాజేంద్రనగర్,మహేశ్వరం నియోజకవర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆందోళన ప్రభుత్వ నిర్ణయాలను వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా భౌగోళిక ఉనికిని,రాజకీయ ప్రాముఖ్యతను దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.సోమవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నేతృత్వంలో జిల్లా సీనియర్ నాయకుల బృందం,రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావులను కలిసి జిల్లాలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ...జీహెచ్ఎంసీ పునర్విభజన పేరుతో రాజేంద్రనగర్,శంషాబాద్ జోన్ల పోలీస్ కమిషనరేట్ పరిధిలను మార్చడం,భవిష్యత్తులో ఈ ప్రాంతాలను హైదరాబాద్ జిల్లాలో విలీనం చేసే దిశగా అడుగులు వేయడం జిల్లా ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు.ఇది ఒక ప్రణాళికాబద్ధమైన కుట్ర అని,దీనివల్ల రంగారెడ్డి జిల్లా అస్తిత్వం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్కొండ-గోశామహల్ జిల్లా ప్రభారి వై.శ్రీధర్,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,వనపర్తి జిల్లా ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కొమరయ్య,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పోన్నముని మల్లేష్ యాదవ్,కో-కన్వీనర్ బుర్ర మహాలింగం గౌడ్,ఇతర జిల్లా,మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# నార్మ్‌లో అప్రకటిత 'రహదారి' మూసివేత




ఈ దారి లో వెళ్లడానికి అనుమతి లేదని బోర్డు పెట్టిన అధికారులు



రాకపోకలు అనుమతించాలని డైరెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుసధానంగా ఉన్న రోడ్డు మూసి వేయడం సరికాదు విద్యార్థులు.**

**ప్రభుత్వ రంగ సంస్థల పేరుతో మొదలైన రాజేంద్రనగర్ ప్రాంతాన్ని గడీలలో బంధించే ప్రక్రియ.**

**రాజస్థాన్ రాజు ఆ రాజ్య రక్షణ ప్రాకారంగా మాదిరి ప్రహారి గేట్ల మూసివేత దోరణి కనిపిస్తుంది.**

**30 నుంచి 40 ఏళ్లుగా కొనసాగుతున్న మార్గంలో ప్రజలతోపాటు ఉద్యోగులు, విద్యార్థులకు నో అనుమతి.**

**స్థానికులను ఆధార్ లేద గుర్తింపు చూసి అయినా వదలాలి: బీజేపీ నేత వై. శ్రీధర్,**

**మీడియాకు నో ఎంట్రీ నే..!**

**అటుగా వచ్చే వారి పై దురుసుగా ప్రవర్తిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది.**

**ఏలాంటి ఆంక్షలు లేవన్న సెక్యూరిటీ ఇంచార్జి రమేష్ నాయక్, కానీ పరిస్థితి మాత్రం మరో తీరు**

రాజేంద్రనగర్ , జనవరి 5 నమస్తే ఉదయం)రాజేంద్రనగర్ లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం భూముల్లో కొన్ని కేంద్ర ప్రభుత్వ పరిశోధ, బోధన సంస్థలు తమకు తాముగా స్వతంత్ర రాజ్యాలుగా మారుతున్నాయి. ఆంధ్ర పా'కు చేతులో మగ్గిన తెలంగాణను ఆ గరియు బడ్డలు కొట్టి స్వరాష్ట్రం సాధించుకున్న మన గడ్డ పై కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పేరుకో రాజేంద్రనగర్ ప్రాంతాన్ని తాజాగా గడితో బంధించే ప్రక్రియ ప్రారంభం అయింది. ఫలితంగా ఇక్కడే పుట్టి సేరిగిన వారితో పాటు ఇక్కడి వివిధ ప్రభుత్వ రంగం సంస్థలంలో ఉద్యోగాణం చేసే వారు రాకపోక సమయంలో తీవ్ర ఇక్కాందులు పడుతున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం భూములకు అనుసందానంగా ఉన్న రహదారి మార్గాలు మూసుకు పోతుండడం ఆందోళనకర పరిస్థితి అనే చెప్పాలి. ప్రస్తుతం ఓ సంస్థ చెందు వైపుల గేట్లను మూసివేసి ఆ ప్రాంగాణం నలువైపులా ఉన్న ప్రభుత్వ రంగం సంస్థలు, కార్యాయాల విద్యా సంస్థలకు విద్యార్థులు, ఉద్యోగులు కూడా వెళకుండా అప్రకటిత నిషేధం విధించింది. సరిశ్వరిధిలోని మేజారిటీ ప్రజానీకం నల్ రిజిస్ట్రార్ కార్యాలయం, మండ తహశీల్దార్ కార్యాలయానికి అనువైన దగ్గరి మార్గం ఇది, అయితే ప్రస్తుతం రాజేంద్రననగర్, మాణిక్యమ్మ కానీ, బుచ్వేశ్ బస్తీ, లుద్వేశ్ రైల్వే స్టేషన్ బస్తీ, ప్రేమావతిపే తదితర ప్రాంతా ప్రజా విద్యార్థల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. 30 నుంచి 40 ఏళ్లుగా లేని రహదారి మూసివేత రాజా పరిణామాల పై స్థానికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల సేవల కోసం వెళ్లి ఆందోళనలు కలిగిస్తుంది. అయితే సదరు సంస్థకు కొద్ది కాలం క్రితం పదవీ బాధ్యత□□ వేపట్టిన ఉన్నతాధికారిగా రాజస్థాన్ రాజు' ఆ రాజ్యాన్ని శత్రువూ నుంచి కాపాడేందుకు నిర్మించిన ప్రజారా మాదిరిగా మాదిరి ఈ సంస్థ ప్రాంగాణ రక్షణ ప్రహారిని భావిస్తున్నట్లంగా అక్కడ పని చేసే ఉద్యోగులే బహిరంగంగా చర్చించుకుంటున్నారని తెలిసింది. చుట్టూరా ఉన్న ప్రహరీ గోడ కు సంస్థ రహదారులకు అనుసంధానంగా ఉన్న గేట్లను రక్షలు పేరుతో మూసి వేసివేయించడం ఇక్కడ అరుగరాని శాంతిభద్రతలకు సంబంధించిన ఘోర సంఘటన ఏద్దైనా జరిగి ఉంటే సబబే అనుకోవచ్చు. కానీ ఎన్నడూ లేనిది తాజాగా రక్షణ పేరుతో సంస్థ గుండా ఉన్న ప్రధాన రహదారి మూసివేయడం ఎంతవరకు తెలంగాలు పాకులే తేల్చాలి. అయితే నిర్ధేశించుకున్న ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలోనే సెక్యూరిటీ గార్డులను నియమించిన సదరు సంస్థలో దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించిన మిస్సైల్స్ సిద్ధం చేయడంమో లేక ప్రయోగా రాష్ట్రాల ఏమైన తయారు చేస్తుండా..? అంటే అవేమి జరుగవు అక్కడ. కేవలం జాతీయ స్థాయిలో వ్యవసాయ పరిశోధన నిర్వాహణ పై బోధను శిక్షణ కార్యక్రమాలు జడుతాయి. అదే రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వాహణ అకాడమీ (నార్క్), నార్మ్ మీదుగా వెళ్లే రహదారి ఒక్క ప్రజల కోసమే కాదు రాజేంద్రనగర్, మాణిక్యమ్మ కాలనీ, హనుమాన్ నగర్,తదితర ప్రాంతాల నుండి వెల్లె వ్యవసాయ విశ్వవిద్యా-యం విద్యార్థులకు నగరంలోని పు ప్రాంతాల గుండా ఆరాంఘర్ చేరుకుని ఇక్కడి జాతీయ రహదారికి అనుకుని ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన గోల ద్వారా నార్న్ నుంచే జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీ రాజ్ సంస్థ, బ్యాంకర్ల గ్రామీణ మరియు వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ, ఐసిఎఆర్ వరి పరిశోధన సంస్థ, తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ తో పాల రాజేంద్రనగర్ లోని ప్రభుత జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత, ప్రాధమిక పాఠరాలతో పాల బిసి, ఎస్సీ, మైనారిటీ విద్యార్థులు వసతి గృహాల వెళ్లడానికి దగ్గరి రహదారి మార్గం కూడా ఇవే. వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి బస్సు మార్గంలో ఆరాంఘర్ చేరుకునే విద్యార్థు-ల వసతి గృహాకు కాలి నడకన నార్మ్ నుంచి వెలెతే అతి దగ్గరగా ఉంటాలంది. గోల మూసి వేయడంతో కాలి నడకన వెళ్లాల్సిన విద్యార్థులం ఆటో-ఇ, లేదా మళ్లీ సిటీ బస్సులను ఆశ్రయించి డైరీ ఫాం కూడలితో దిగి అక్కడి నుంచి మరో బస్సో, ఆటోను పట్టుకుని రాజేంద్రనగర్ కు చేరాల్సిన దుస్థితి నెలకొంది.

**స్థానికులను ఆధార్ లేద గుర్తింపు చూసి అయినా వదలాలి. బీజేపీ నేత వై. శ్రీధర్**


నారమ్ నుంచి రాజేంద్రనగర్ వాసులతో పాల యునివర్సిటీ ప్రధాన ద్వారా ముందు ప్రాంతాల్లోని ప్రజలను విద్యార్థులను అధికారులు మూసి వేసిన మార్గం నుంచి అనుమతించాలని బీజేపీ గోల్కొండ జిల్లా గోశామహాగ్ అధ్యక్షుడు, స్థానికుడు వై. శ్రీధర్ కోరాడు. ఇప్పటికే వార్మ్ డైరెక్టర్కు కసి ఒక వినతి పత్రం అందజేశామని, ఆధ్వన్నంగా ఉన్న రోడ్డులో చూరా తిరిగి మేనేజ్ గోల మీదుగా వెళ్లండని ఉచిత స-హా ఇచ్చారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఇబ్బందులను, అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో యుపత్రులకు వెళ్లే స్థానికులకు గోళ్లు మూసి వేయడం వల్ల ఇబ్బంది కలుగుతుందని, ప్రాణా-ం పోయే ప్రమాచా ఉన్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డ్ లేదా ఇనికత గుర్తింపు పొందిన కార్డును చేసి రాజేంద్రనగర్ సర్కింగ పరిధిలోని స్థానికుండరిని నార్ లోని రహదారి మార్గం నుంచి అనుమతించాని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో నార్మ్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవ్వడానికి కార్యాచరణకు వెనుకాడేది లేదని ఆయన హెచ్చరించారు.

మీడియాకు నో ఎంట్రీ: ఇదిలా ఉంటే వివిధ మీడియా సంస్థల ప్రతినిఘాల జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహాలు ఆకాడమీ కార్యక్రమాలను విద్యార్థి లోకానికి, ప్రజలకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మారుమాలా ద్వారా చేరవేసేందుకు వార్త సేకరణకు వెళుతుంటారు. అలాగే రాజేంద్రనగర్ పరిధిలో నివాసం ఉండే జర్నలిస్ట్ - నిత్యం ఇక్కడి, పై పేర్కొన్న సంస్థలు, వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య కళా తహశీల్దార్ రిజిస్ట్రాద్కార్యాలయం, జాతీయ, తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్ఐఆర్ లో జరిగే కార్యక్రమా కవరేజీకి వెళ్లెందుకు నార్క్ మార్గం మధ్య భాగంలో ఉంటుంది. కాబట్టి గత సంవత్సరాలుగా అచే మార్గాన్ని మీడియా ప్రతినిధుల వర్తా సేకరణ రాకపోకలకు వినియోగిస్తుంటారు. కానీ, కొత్త అధికారి రక్షణ పేరుతో కనీసం గేట్ల వద్ద రిపోర్టరను కూడా ఆ మీదుగానే కాదు. ఆ సంస్థ అధికారులను కసి పరిశోధన వివరాలను సేకరించేందుకు వెళితే.. అబ్బ ఎందుకు వచ్చాం రా బాబు ఇటు అనే మానసిక వేదనకు గురి సంఘటనల అనేకం ఉన్నాయి..

**ఏలాంటి ఆంక్షలు లేవు: సెక్యూరిటీ ఇంచార్జి రమేష్ నాయక్**


ఈ విషయమై మన తెలంగాణ నార్న్ సెక్యూరిటీ ఇంచార్జి రమేషన్ నాయక్ ను వివరణ కోరగా ఏలాంటి ఆంక్షలు లేవన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వాహనాల రాకపోకలు ఎక్కువ అవ్వదంతో వాటి నియంత్రంలో భాగంగా గేట్లు మూసి సెక్యూరిటీని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మీడియా ప్రతినిధులను కూడా అనుమతి ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించగా, తన దృష్టికి అలాంటి విషయాలను దాటవేశారు . అలాగే వయస్సు మీరిన వారిని సెక్యూరిటీ గార్డుల ను నియమించడంతో స్థానికులతో గోడవ పడుకున్న విషయాలను మన తెలంగాలు ఆయన దృష్టికి తీసువెల్లగా, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అలాంటి వారి పై చర్య-ల తీసుకుంటాడని తెలిపారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పునావృతం కాకుండా చర్య-ల తీసుకుంటానని ఆయన వివరణ ఇచ్చారు.

# ఆదర్శ కాలనీలో సమస్యలను పరిష్కరించాలి



జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ కి వినతి పత్రం అందచేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మహేష్ గౌడ్

బుద్వేల్, జనవరి 5 (ప్రబాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ ఆదర్శ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, మంచినీటి పైపు లైను కు ఉన్న లీకేజీలను బాగు చేయాలని కోరుతు సోమవారం నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు బి. మహేశ్ గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి కార్యాలయంలో జలమండలి జనరల్ మేనేజరు సాయి లక్ష్మీని కలసి వినతి పత్రం అందజేశారు. ఆదర్శ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని, అధికారులు ఒక సారి కాలనీలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు.



ఇరుముడి పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

# ఇరుముడి పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, జనవరి 5 నమస్తే ఉదయం) : 41 రోజుల పాటు అయ్యప్ప స్వామి దీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకుని సోమవారం శాంతినగర్ లోని దేవాలయంలో భక్తులు పాండు యాదవ్ స్వామి, గురుస్వామి, రవీందర్ స్వామి, బల్ల శ్రీధర్ స్వామి, చందు స్వామిల ఆధ్వర్యం లో నిర్వహించిన ఇరుముడి పూజలలో మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులు క్షేమంగా శబరిమల వెళ్లి రావాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నట్లు తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**నూతన సంవత్సర శుభాకాంక్షలు :**

రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని డివిజన్ కి సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు, యువకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బబ్లూ, ఎల్ వి రెడ్డి, అడికె శివ, రాజవర్ధన్ రెడ్డి, పృధ్వీ రాజ్, ఎన్ను శంకర్ రెడ్డి, బొల్ల రామకృష్ణ, అమరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి సురేష్ లు పాల్గొన్నారు.

# నెలలు నిండని చిన్నారి మృతదేహాన్ని రోడ్డు ప్రక్కన పడవేసిన కసాయి వ్యక్తులు




బుద్వేల్, జనవరి 5 నమస్తే ఉదయం) : నెలలు నిండని ఆడ శిశువు మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్ లో చుట్టి రోడ్డు పక్కన చెత్త కుప్ప దగ్గర పడవేశారు. ఈ సంఘటన కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డినగర్ బస్తీలో సోమవారం ఉదయం వెలుగు చూసింది. మానవ సంబందాలు మంట కలసి పోతున్నాయనడానికి ఈ సంఘటన నిదర్శనంగా నిలిచింది. మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... బాబుల్ రెడ్డినగర్ రోడ్డు పక్కన సోమవారం ఉదయం వేళలలో పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బందికి ఒక కవర్ లో ఆడ శిశువు మృతదేహం కనిపించింది. గమనించిన పారిశుధ్య సిబ్బంది మైలార్దేవుపల్లి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని, మృత శిశువును రోడ్డు పక్కన ఎవరు పడవేశారో గుర్తించి చర్యలు తీసుకుంటామని ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# ఈ నెల 14 నుంచి మూడు రోజుల పాటు చిన్న అనంతగిరి శివాలయంలో మహా శివరాత్రి మహోత్సవం

బుద్వేల్, జనవరి 5 నమస్తే ఉదయం) : ఈ నెల 14, 15,16 తేదీలలో అత్తాపూర్ చిన్న ఆనం తగిరి శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొంద్ర నర్సింహ్మా తెలిపారు. మహ శివరాత్రి ఏర్పాట్లపై సోమవారం చిన్న అనంతగిరి శివాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ, 14వ తేదీన ఉదయం 4 గంటలకు గణపతి అభిషేకం, గణపతి హోమం. యజ్ఞాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. 15వ తేదీన మహా శివరాత్రి, శివునికి అభిషేకాలు ఉం టాయన్నారు. 16వ తేదీన దేవాలయం మొత్తం పూలతో అలంకరణ, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు నిత్యం భజనలు, జాగరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో ప్రణవ భక్త సమాజం ఉపాధ్యక్షులు సనివెల్లి క్రిష్ణ, బర్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కోశాధికారి ఎస్బీ హరినాథ్, కార్యదర్శి కొండమీది హరినాథ్, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు, మొంద్ర కొమురయ్య, మ్యాడం మదుసూదన్, గుమ్మకొండ పెంటారెడ్డి, సనివెల్లి జయానం దొరెడ్డి, షాబాద విజయ్ కుమార్, మొంద్ర అయిలయ్య, పెంటల సుదాకర్ రెడ్డి, కాకులారం క్రిష్ణ, కె కిరణ్ చారి, చెట్టిగారి నరేందర్, సులిగె విజయ్ కుమార్, కొండమీది నర్సింగ్ రావు, సోమారం సురేశ్, సులిగె మహేందర్, కాడెం శివ కుమార్, తుల్జాగారి శ్రీరాములు, రావుల జగన్, ఎల్. వెంకటేశ్, కైల ప్రకాశ్ రెడ్డి, కొండమీది లింగం. సులిగె అశోక్, రమేశ్, సార వెంకటేశ్, కాడెం నర్సింగ్ గౌరెగె రాజు. విజయ్ రావత్, నరేందర్ లు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలి

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొండకల్ల ప్రభాకర్ రెడ్డి





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొండకళ్ళ ప్రభాకర్ రెడ్డి, ఎం ఎ నయీమ్, మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ఎం భాస్కర్ గౌడ్ లు.. కొండకళ్ళ ప్రభాకర్ రెడ్డి

బుద్వేల్, జనవరి 5 నమస్తే ఉదయం) : రంగారెడ్డి జిల్లా కు మంత్రి పదవి ఇవ్వాలని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి నియమించాలని, రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఎల్బీ నగర్ నియోజకవర్గాలలో ఉన్న డివిజన్లను కలిపి సైబరాబాద్ కార్పోరేషన్ గా ఏర్పాటు చేయాలని కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకళ్ల ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ అదిష్టానానికి విజ్ఞప్తి చేశారు. అత్తాపూర్ లో సోమవారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం ఎ నయీమ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీ బ్లాక్ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎం భాస్కర్ గౌడ్ తో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండకళ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. రాజేంద్రనగర్ తో పాటు ఎల్బీ నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి నియోజకవర్గాలలో ఉన్న డివిజన్లను ఎట్టి పరిస్థితులలో హైదరాబాద్ లో కలపకుండ సైబరాబాద్ పేరుతో ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని డివిజన్లలో ఓటర్లు సమానంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, ఒక డివిజన్లో ఎక్కువ మంది ఓటర్లు మరొక డివిజన్ లో తక్కువ మంది ఓటర్లు ఉండకుండ చూడాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉం దేవారని, తెలంగాణ ఏర్పడ్డాక ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రంగారెడ్డి జిల్లా కు మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రానికి అత్యధిక రెవెన్యూను సమకూర్చే రంగారెడ్డి జిల్లా కు మంత్రి పదవి ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రత్యేకంగా రాజేంద్రనగర్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే లేదని, ఈ ప్రాంతానికి ఎంపీ లేరని, ఏమైన అడుగుదాం అంటే జిల్లా కాం గ్రెస్ కు అధ్యక్షుడు లేరని, అంతేకాకుండ జిల్లా కు మంత్రి కూడా లేదన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు దిక్కులేని వారిగా మిగిలిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కోసం కష్టపడిన వారిలో ఒక్కరికి కూడా నామినేటెడ్ పదవి ఇవ్వలేదని, బీఆరెస్ నుంచి వచ్చిన వారికే నార్సింగ్. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులు ఇచ్చారని ఇదెక్కడి న్యాయం అన్నారు. పార్టీని నమ్ముకుని 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వారికి మొండి చెయ్యి లభించిందన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ లో పనిచేసిన వారికే కార్పొరేషన్ పదవులతో పాటు గ్రేటర్, మున్సిపాలిటీలలో పోటీ చేయడానికి అవకాశాలు కల్పిస్తే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులు ఇవ్వకపోవడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లలేకపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇచ్చారని, రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఇస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, గ్రామాలలో ఇం దిరమ్మ ఇండ్ల నిర్మానం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ ల వరకు ఉచిత కరెంటు, 500లకే వంట గ్యాస్ అందజేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం 18 గంటల పాటు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఇంత చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ని తిడుతున్నారని. అలా చేస్తే బీఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేయడానికి కూడా వెనుకాడమన్నారు.



## ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు చిన్న అనంతగిరి శివాలయంలో మహా శివరాత్రి మహోత్సవం

బుద్వేల్, జనవరి 5 నమస్తే ఉదయం) : ఫిబ్ర ఫిబ్రవరి 14, 15,16 తేదీలలో అత్తాపూర్ చిన్న ఆనం తగిరి శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోండ్ర నర్సింహ్మా తెలిపారు. మహ శివరాత్రి ఏర్పాట్లపై సోమవారం చిన్న అనంతగిరి శివాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ, 14వ తేదీన ఉదయం 4 గంటలకు గణపతి అభిషేకం, గణపతి హోమం. యజ్ఞాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. 15వ తేదీన మహా శివరాత్రి, శివునికి అభిషేకాలు ఉం టాయన్నారు. 16వ తేదీన దేవాలయం మొత్తం పూలతో అలంకరణ, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు నిత్యం భజనలు, జాగరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో ప్రణవ భక్త సమాజం ఉపాధ్యక్షులు సనివెల్లి క్రిష్ణ, బర్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కోశాధికారి ఎస్బీ హరినాథ్, కార్యదర్శి కొండమీది హరినాథ్, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు, మోండ్ర కొమురయ్య, మ్యాడం మదుసూదన్, గుమ్మకొండ పెంటారెడ్డి, సనివెల్లి జయానం దొరెడ్డి, షాబాద విజయ్ కుమార్, మొండ్ర అయిలయ్య, పెంటల సుదాకర్ రెడ్డి, కాకులారం క్రిష్ణ, కె కిరణ్ చారి, చెట్టిగారి నరేందర్, సులిగె విజయ్ కుమార్, కొండమీది నర్సింగ్ రావు, సోమారం సురేశ్, సులిగె మహేందర్, కాడెం శివ కుమార్, తుల్జాగారి శ్రీరాములు, రావుల జగన్, ఎల్. వెంకటేశ్, కైల ప్రకాశ్ రెడ్డి, కొండమీది లింగం. సులిగె అశోక్, రమేశ్, సార వెంకటేశ్, కాడెం నర్సింగ్ గొరెగె రాజు. విజయ్ రావత్, నరేందర్ లు పాల్గొన్నారు.

## ముందస్తు సమాచారం లేకుండా గ్రామసభ?

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 5నమస్తే ఉదయం) గట్టు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పంచాయతీ గ్రామసభపై ముందస్తు సమాచారం లేకపోవడంపై వార్డు సభ్యులు గాజుల సంతోష్ , రంగస్వామి, పెద్ద తిమ్మప్పఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభ కు సంబందించిన సమాచారం, ఎజెండా అంశాలు లేకుండా గ్రామ గ్రామపంచాయతీ మీటింగ్ నిర్వహించడాని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా గ్రామపంచాయతీలో తీర్మానాలు చేయాలన్న పలు అంశాలు చర్చించాలన్న ముందుగా పంచాయతీ కార్యదర్శి వార్డ్ మెంబర్ లందరికీ నోటీసులు ఉంటుంది ఒకరోజు ముందు మీటింగ్ అటెండెన్స్ రిజిస్టర్ పంపించి సంతకాలు తీసుకొని ఈరోజు మీటింగు నిర్వహించడం, ఎంతవరకు సమంజషం అని వారు ప్రశ్నించారు.



విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై డిఇ గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

## విద్యుత్ డిఈ గోపాల కృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

కందుకూర్, జనవరి 5నమస్తే ఉదయం) కందుకూర్ డివిజన్ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో డి ఈ గోపాలకృష్ణ,. కందుకూర్ . మామిడిపల్లి , ఆమనగల్ ఏడి ఈ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఉద్యోగుల సమస్యలపై డిఇ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు.



## సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి బాటలు వేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి5నమస్తే ఉదయం)నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచులు కష్టపడి పనిచేసి గ్రామాభ్రిద్ధికి బాటలు వేయాలని ధరూర్ ఎంపీడిఓ కృష్ణ మోహన్ అన్నారు. సోమవారం ధరూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణమోహన్ ను వామన్ పల్లి గ్రామ సర్పంచ్ పర్నికా కృషాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్భంగా ఎంపీడిఓను విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో కృష్ణమోహన్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు తన వంతు సహకరిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో నర్సన్ దొడ్డి గ్రామస్తులు గోవర్దన్ రెడ్డి, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ దిన్నే భూముల రిజిస్ట్రేషన్ ధరలు తగ్గించాలి

### కలెక్టర్ సంతోష్ కు వినతి పత్రం అందజేసిన గ్రామ నాయకులు




ఇటిక్యాల, జనవరి5 నమస్తే ఉదయం)ఇటిక్యాల మండలం గోపల్ దిన్నె గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనంబర్ 1 నుండి 20 వరకు వరకు గల భూముల రిజిస్ట్రేషన్ ధరలు తగ్గించాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కు గోపల్ దిన్నె గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూముల రిజిస్ట్రేషన్ ధరలు ప్లాట్ల ధరల మాదిరిగా ఉన్నాయని, దీని వలన స్వంత కుటుంబ సభ్యుల పేర్ల మీద భూములను మార్చు కోలేకపోతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యను కమిటీ ద్వారా పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వా రెడ్డి, కె.మహేశ్వర్ రెడ్డి, ఎం.మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 48 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 5నమస్తే ఉదయం) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## దేవాలయ మాన్యం భూమిని రక్షించాలి

### నీలహళ్లిలో ఆలయ భూమిని కొట్టేసిన అక్రమార్కులు

### భూ కబ్జాదారుల నుండి భూమిని కాపాడాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 5నమస్తే ఉదయం) ధరూర్ మండలంలోని అక్రమార్కులు దేవస్థాన భూమిని కొట్టేశారని భూ కబ్జాదారుల నుండి అట్టి భూమిని కాపాడాలని ధరూర్ మండలం నీలహళ్లి గ్రామస్తులు సోమవారం ధరూర్ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలహళ్లి గ్రామంలో సర్వే నంబర్ 335/పైకి గల మొత్తం ఐదు ఎకరాల శ్రీ ఆంజనేయ దేవస్థాన ఆలయ భూమిని అక్రమార్కులు గత మూడు రోజుల కిందట వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకుని భూకబ్జాకు పాల్పడ్డారని వారి నుండి అట్టి భూమిని రక్షించాలని కోరారు.ఇదే విషయంపై గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దేవస్థాన భూములు అక్రమార్కుల చేతుల్లో అన్యక్రాంతం అవుతున్నా రెవెన్యూ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. విలువైన దేవస్థాన ఆలయ భూమిని రక్షించుకోవడం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమవుతామని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నీలహళ్లి గ్రామస్తులు వీరన్న, ఉరుకుందు, రంగప్ప, ఇస్మాయిల్,పరుష,హనుమంతు,గన్ మెన్ నర్సింహులు, మునెప్ప,విజేంద్ర, ఆంజనేయులు, గోపాల్,జయప్ప, అంజనప్ప, పైటాల విజయ్, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.



## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 5 నమస్తే ఉదయం) పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. పేద ప్రజలకు మేలు చేకూరేలా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని అభిప్రాయపడ్డారు.



## అందే శ్రీరామ మూర్తిని గజమాలతో సత్కరించిన కాపు వెల్ఫేర్ అసోసియేషన్

కూకట్ పల్లి, జనవరి 5 నమస్తే ఉదయం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ కమిటీ గా పుణ్యభూమి ఇన్ఫ్రా కంపెనీ అధినేత అందే శ్రీరామ మూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోతే పల్లి భరత్ కుమార్, రంగమోహన్, సుబ్బారావు, తుమ్మల మోహన్ కుమార్, చందు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై దిక్సూచి

### అధికారులు సమన్వయముగా పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05నమస్తే ఉదయం): దిక్సూచి కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జనగామ జిల్లా విద్యార్థుల ఆరోగ్య సమగ్రాభివృద్ధి దిశగా జరుగుతున్న దిక్సూచి కార్యక్రమం అమలుపై జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశ హాల్ లో సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, అనారోగ్య సమస్య ల ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ సేవలను ఒకే వేదికపై సమన్వయంతో అందించడమే దిక్సూచి కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. విద్య, ఆరోగ్య, సంక్షేమ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. డిక్సూచి కార్యక్రమం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం, పోషణ స్థితి, జీవనశైలి మార్పులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నరన్నారు. ఆర్బిఎస్కె, పీహెచ్ సి లు, ఇతర ఆరోగ్య విభాగాల సేవలను విద్యాసంస్థలతో అనుసంధానం చేసి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. దిక్సూచి కార్యక్రమం ద్వారా మొత్తం 15,193 విద్యార్థులకు గాను 14478 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డ్స్ ఇచ్చారని..ఇందులో 1210 మందికి జనగామ ప్రభుత్వ ఆసుపత్రి కి రెఫెర్ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 12 వ తేదీ లోగ మిగిలిన విద్యార్థులందరికి హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, ప్రతిరోజు విద్యా సంస్థలలో విధిగా ఉదయం సాయంత్రం 15 నిముషాలు అనేమియా పీరియడ్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్యం హెల్త్ కార్డుల జారీపై చర్చించాలని అలాగే విద్యార్థుల హెల్త్ కార్డులను తల్లిదండ్రుల కు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మందులను స్టాక్ ఎంట్రీ చేయాలని విద్యార్థులకు అందించే మందుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహించి సమస్యలు గుర్తించి చికిత్స చేపట్టాలని తథానుగుణంగా మందులు అందించాలని తెలిపారు. ఆరోగ్యవిద్యాశాఖ దిక్సూచి పథకాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. విద్యార్థులను రోగాల బారిన పడకుండా టీచర్స్ బాధ్యతగా తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అందుకు తాజా కూరగాయలను వినియోగించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.మరో మూడు నెలల్లో పూర్తిస్థాయిలో పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), డా. కె. మల్లికార్జున రావు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, సంబంధిత జిల్లా సంక్షేమ అధికారులు, డిప్యూటీ డిఎమ్ఎచ్ఓ లు, పిఓ లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్బిఎస్కె వైద్యాధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రీఉమెట్రిక్ హాస్టళ్ల వార్డెన్లు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న పెద్ది కృష్ణమూర్తి గౌడ్.

## దేవరుప్పుల వాగు నుండి ఇతర మండలాలకు వెళ్ళే ఇసుక ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వొద్దు

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన, పెద్ది, గ్రామస్తులు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 నమస్తే ఉదయం) : దేవరుప్పుల వాగు నుండి ఇతర మండలాలకు వెళ్ళే ఇసుక ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వొద్దని దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను కోరారు. సోమవారం దేవరుప్పుల తహసీల్దార్ కార్యాలయం ముందు స్థానిక సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో బైఠాయించి దేవరుప్పుల గ్రామం నుండి ఇసుకను తరలించే టాక్టర్లకు పర్మిషన్ లు ఇవ్వొద్దని వార్డు సభ్యులు, పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వర్గీయులు, రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ మాట్లాడుతూ గ్రామ వార్డు సభ్యులు, రైతులు, తన మద్దతు దారులతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను కలిసి దేవరుప్పుల గ్రామ వాగు నుండి ఇతర మండలాలకు ఇసుకను తరలిసున్న ఇసుక ట్రాక్టర్ లకు అనుమతులు ఇవ్వొద్దని వినతి పత్రాన్ని అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, తోటకూరి రమేష్, గోడిశాల శ్రీను, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్, పెద్ది వర్గం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య



గద్వాల జిల్లా ప్రతినిధి ( గట్టు), జనవరి 5నమస్తే ఉదయం) గట్టు మండలంలోని మాచర్ల గ్రామ శివారులో ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. మృతుడి శరీరంపై ఉన్న గాయాలు, ఘటన జరిగిన తీరును పరిశీలిస్తే గుర్తు తెలియని వ్యక్తులు పతకం ప్రకారమే హత్య చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తం వ్యక్తమవుతున్నాయి. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బలిగెర గ్రామానికి చెందిన సనక దేవన్న తన భార్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో వైద్యం కోసం రాయచూర్ ఆసుపత్రికి వెళ్లారు. ఆదివారం ఉదయం రాయచూర్ నుంచి బల్గెరకు వస్తున్నామని దేవన్న తమ కుమారుడైన తిమ్మప్ప అలియాస్ ఖయ్యూం కు ఫోన్ చేయగా, తాను చింతలకుంట గ్రామం నుంచి వస్తున్నానని తెలియజేశాడు. అనంతరం బల్గెరలో తిమ్మప్పకు ఫోన్ చేయగా ఫోను స్విచ్ ఆఫ్ అయింది. ఆదివారం రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో సోమవారం ఉదయం దేవన్న, అతని అన్న కొడుకు యేసు ఇద్దరు కలిసి చింతలకుంటకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న ముసల్మాన్ దొడ్డి రిజర్వ్ ఫారెస్ట్ లో వెతకగా రక్తపు మడుగులో మృతి చెందినట్లు గుర్తించారు. గట్టు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. విషయం తెలుసుకున్న గద్వాల సీఐ టి.శ్రీను సంఘటన స్థలాని పరిశీలించి తిమ్మప్ప మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు. తిమ్మప్ప తల వెనుక భాగంలో రాయితో కొట్టడంతో బలమైన రక్త గాయమై చనిపోయినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. తిమ్మప్ప మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టి.శ్రీను తెలిపారు. కాగ మిట్టదొడ్డి గ్రామానికి చెందిన అబ్రహం మీద అనుమానం ఉందని మృతిని తండ్రి దేవన్న ఫిర్యాదులో పేర్కొనడంతో పతకం ప్రకారమే హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది.



కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న డీసీసీ అధ్యక్షురాలు, పార్టీ నాయకులు

## జనగామ డీసీసీ కార్యాలయ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలి

### జిల్లా కలెక్టర్ కు వినతి

### డిసిసి అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, పీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05నమస్తే ఉదయం): జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం కు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, పీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారన్నారు. అనంతరం జనగామ పట్టణ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఓటరు జాబితాలో జరిగిన తప్పిదాలు, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడటం, చిరునామా లోపాలు, డూప్లికేట్ నమోదులు వంటి అంశాలపై పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్లతో కలిసి డిసిసి అధ్యక్షురాలు కలెక్టర్ కి వివరంగా తెలియజేశారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలాధారమని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా ఆమె కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి , మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి,ఉడత రవి,తాజా మాజీ కౌన్సిలర్లు గాదెపాక రామ్ చందర్, జక్కుల అనిత వేణు, మూడావత్ సంపత్, పింగిలి ఇంద్ర రెడ్డి, కోటా నాయక్, గొలుసుల దుర్గేష్,వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, కళ్యాణం సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు బక్క ప్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 5నమస్తే ఉదయం) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతా దారులకు పలు రకాల సేవలు అందిస్తున్నామని బ్యాంక్ మేనేజర్ అరుంగన్ తెలిపారు. సోమవారం కేటీదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ధరూరు శాఖ ఆధ్వర్యంలో బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద రూ.436, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద రూ.20 బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ చెల్లించాలని అన్నారు, గ్రామంలోని గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అరుంగన్, ఫీల్డ్ ఆఫీసర్ వంశీ కుమార్, కళాజాత బృందం, బ్యాంకు మిత్ర జి. సంగీత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఆర్టిఏ అధికారులు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05నమస్తే ఉదయం): జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా జనగామ జిల్లా రవాణాశాఖ వారి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని పలు ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను, డ్రైవర్ కు సంబంధించిన లైసెన్స్ లను తనిఖీ చేసి స్కూల్ యాజమాన్యాలకు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంవిఐ లు మహేష్ గౌడ్, శ్వేత, కానిస్టేబుల్ ఎండీ సమద్, కార్యాలయ సిబ్బంది, బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




## డిసిపికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షురాలు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 05 నమస్తే ఉదయం) : కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, తెలంగాణ పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ లు వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ని స్థానిక డీసీపీ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పోచారం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



చిన్న అనంతగిరి శివాలయంలో సమావేశమైన ప్రణవభక్త సమాజం సభ్యులు

పటాన్ చెరు, జనవరి 5 నమస్తే ఉదయం): గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పోచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కోడూరి బిక్షపతి, తలారి బిక్షపతి,రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాలు... చిన్న భిన్నమవుతున్న కుటుంబాలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 5 నమస్తే ఉదయం) రోడ్డు ప్రమాదాలు ఉ మానవ హక్కుల ఉల్లంఘనకు దారి తీస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కోఉఆర్డినేటర్ డా. అమృత్ కుమార్. చేయూత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ యన్.టి రమణ. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తున్నాయని రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతుండటం మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణించాల్సిన అంశమని ఆయన పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలనుపాటించకపోవడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకంలో నిర్లక్ష్యం వంటి కారణాల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు. చేయూత ఫౌండేషన్ చైర్మన్ డా.యన్.టి.రమణ మాట్లాడుతూ... ముఖ్యంగా యువత రోడ్డు భద్రతపై బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి హక్కు అని, ప్రభుత్వం, పోలీస్ శాఖతో పాటు ప్రజలంతా సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని ఆయన స్పష్టం చేశారు. ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవడం అత్యవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, ఇతరుల ప్రాణాల పట్ల కూడా బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల సహకారమే ప్రధాన ఆయుధమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో లోకేష్, శేఖర్, మహేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయండి

## శాసన మండలిలో చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 5 నమస్తే ఉదయం) ప్రభుత్వం పారిశ్రామిక ప్రగతి కోసం రైతుల నుండి తీసుకున్న భూములకు ప్రతిగా ఇవ్వాల్సినవి వెంటనే ఇచ్చి న్యాయం చేయాలని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ శాసన సభల 25వ సమావేశం నాలుగో రోజు శాసనమండలి లో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ నేతృత్వంలో సాగిన ప్రత్యేక ప్రస్తావన లలో ఆయన చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలో పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి పై వివరించారు. నియోజకవర్గంలోని షాబాద్ మండలంలో ఇలా టీజీఐఐసీకి పారిశ్రామిక ప్రగతి కోసం ప్రభుత్వం సుమారుగా 3000 ఎకరాల రైతుల భూమిని సుమారు 2000మంది రైతుల వద్ద సేకరించి అప్పగించడం జరిగిందన్నారు. తానూ మంత్రిగా పరిశ్రమల కోసం రైతులను ఒప్పించామని వివరించారు. ఈ నేపథ్యంలో చందన వెల్లి లో 1200 ఎకరాలు 650 మందివి, సీతారాంపురం లో 1150 ఎకరాలు 600 మంది రైతులవి, హైతాబాద్,మాచనపల్లి గ్రామాలకు చెందిన 500 ఎకరాలు 300 మంది రైతులవి అలాగే పెద్దవీడు గ్రామానికి చెందిన 150 ఎకరాలు 70 మంది రైతుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వేల్స్పన్,అమేజాన్ లాంటి బడా కంపెనీలకు ఇచ్చి పరిశ్రమలను స్థాపించారని చెప్పారు.అయితే భూములు కోల్పోయే సమయంలో రైతులకు ఎకరా భూమికి ఒక గుంట భూమిని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇస్తామని హామీ ఇచ్చిందని వివరించారు. కిరా అవసరం తీరిపోయిన తర్వాత వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారు ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు చట్టబుట్టలో వేస్తున్నారని అన్నారు. భూములు స్వాధీనం చేసుకునేప్పుడు ఒక రకంగా, ఆ తర్వాత మరొక రకంగా ఉంటే పేద రైతుల పరిస్థితి ఏమవుతుందని ఆయన ప్రశ్నించారు. అప్పటి ప్రభుత్వం న్యాయం చేయలేదని ప్రస్తుతం మనం న్యాయం చేయాల్సి ఉంటుందని పేర్కొంటూ, లేకుంటే ప్రజలలో వ్యతిరేకతను నింపుతుందని చెప్పుకొచ్చారు. నాటి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా వెంటనే స్పందించి భూములు కోల్పోయిన రైతులకు ఎకరం భూమికి గుంట చొప్పున భూమిని ఇవ్వాలని, అలాగే ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన వివరించారు. అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కూడా మహేందర్ రెడ్డి కి మద్దతుగా నిలిచారు. హైదరాబాద్ నగర పరిసరాల చుట్టూ ఇలా



చాలామంది రైతులు భూమిని కోల్పోయారని వారికి న్యాయం చేయాలని డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ సైతం మంత్రికి సూచించారు. మంత్రి హజారుద్దీన్ స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని అందరికీ అన్ని సౌకర్యాలు అందే విధంగా చూస్తామని హామీ ఇస్తామని చెప్పారు.



## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 5 నమస్తే ఉదయం) జిల్లాలో తొలి తీర్మానం చేసిన ధన్నూర్ బి గ్రామపంచాయతీ పాలకవర్గం వలసల నివారణకు, పేదరిక నిర్మూలనకు, గ్రామీణ పేదల ఉపాధి కోసం 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృతంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, బోథ్ మండల పరిధిలోని ధన్నూర్ బి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎల్మా రోహిణి-వినయ్ రెడ్డి అధ్యక్షతన పాలకవర్గం ఏకవాక్య తీర్మానం చేసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్మరోహిణి-వినయ్ రెడ్డి మాట్లాడుతూ పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90% మరియు 10% కేటాయించాలని, దేశ స్వాతంత్రం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద పథకాన్ని అలాగే కొనసాగించాలని, విబి జీ రాం జీ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సవరించాలని డిమాండ్ చేశారు.మొదటిసారి గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న సమస్యలు, మౌలిక వసతులు కల్పన, మురుగునీటి నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించి పలువురు వార్డు మెంబర్లు సమావేశంలో సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, ఉప సర్పంచ్ కారం సుజాత, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




అల్వాల్ సర్కిల్లో డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన నాయకులు.

## శాంతి ధామ్ మాల హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలి: దుంపల శరణుగిరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 05 ( ప్రభాత ఉదయం ):- అల్వాల్ సర్కిల్ పరిధిలోని శాంతి ధామ్ మాల హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని దుంపల శరణుగిరి అన్నారు. సోమవారం అల్వాల్ డిప్యూటీ కమిషనర్ కు ప్రజావాణిలో స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలపై దుంపల శరణుగిరి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శరణుగిరి మాట్లాడుతూ శాంతి ధామ్ మాల హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణిలో సమస్యలపై డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులకు పలు కాలనీల వాసులు ఫిర్యాదులు అందజేశారు. శాంతి ధామ్ మాలా హిందూ స్మశాన వాటికకు అభివృద్ధి పనులు చేపట్టాలని దుంపల శరణు గిరి, హరినాథ్ వినతి పత్రంలో కోరినట్లు చెప్పారు. బీసీ సెల్ నాయకులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పలు సమస్యలపై అర్జీలు సమర్పించమన్నారు. ముఖ్యంగా దోమల బెడద నుండి రక్షించాలని కోరామని అన్నారు. ఇందిరాగాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ నగర్ మీదుగా రోడ్డును వెడల్పు చేసి వాహన దారులకు మేలు చేయాలని కోరామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ సాగర్, రాజు, భాష తదితరులు పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 5నమస్తే ఉదయం) తెలంగాణ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను సోమవారం జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రాథమిక విద్య అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎసిజిఇ శ్రీనివాసులు, జిల్లా సైన్స్ విభాగం అధికారి భాస్కర్ పాపన్న, తెలంగాణ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. తిమ్మప్ప, జిల్లా కోశాధికారి జయరాములు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు ప్రాథమిక ఉపాధ్యాయులు , టీఎస్పీటిఏ శ్రేయోభిలాషులు ఫయాజ్, రాజు, రామచంద్రయ్య, రామాంజనేయులు, రాఘవేంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయులు గురు స్వామి గీతామాత సంకల్పం

మొయినాబాద్ (రంగారెడ్డి జిల్లా), జనవరి 5నమస్తే ఉదయం) పాదయాత్రగా అష్టాదశ (18)శక్తి పీఠాలను దర్శనం చేసుకోవాలని శ్రీ ఆంజనేయులు గురు స్వామి బెంగళూరుకు చెందిన గీతామాత సంకల్పంలి అతి సాహాసపేతమైన పాదయాత్ర భారతదేశంలో ఉన్న 18 శక్తి పీఠాలను 20వేల కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లి దర్శనం చేసుకోవాలని శ్రీ బెంగళూరుకి చెందిన గీతామాత అనే మహిళ పాదయాత్ర చేపట్టింది. గీత మాతకు సపోర్టుగా 18 శక్తి పీఠాలను దర్శనం పూర్తయ్యే వరకు తనతో పాటు ఉండి పాదయాత్ర చేసినందుకు హైదరాబాదుకు చెందిన ఆంజనేయుల గురుస్వామి సంకల్పించారు. 18 శక్తి పీఠాలలో నాభి స్థలమైన శ్రీశైల భ్రమరాంబ దేవి దర్శనం చేసుకుని గత సంవత్సరం అక్టోబర్ 26వ తేదీ నుండి ఆంజనేయులు గురు స్వామి వారి గురువు ఆశీస్సులతో ఆదిపరాశక్తి అమ్మ వారి దివ్య ఆశీస్సులతో పాదయాత్రగా బయలుదేరారు అక్కడి నుండి జోగులంబ అమ్మవారి దర్శనం చేసుకుని నదిలో ఉన్న మూల విగ్రహమైన జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకుని రోజుకి 50 కిలోమీటర్లు పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతుంది. సోమవారం కొల్లాపూర్ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం ఆంజనేయ స్వామి కూడా మూడో శక్తి పీఠాలు దర్శనం పూర్తయ్యాయని అన్నారు 18 శక్తి పీఠాలు దర్శనం చేసుకుంటూ శ్రీలంకలోని శంకరీ దేవి దర్శనం తర్వాత పాకిస్తాన్ లో ఉన్న సరస్వతి దేవి వరకు కొనసాగుతుంది ఈ పాదయాత్ర నిద్రాహారాలు మాని అడవిల గుండా ప్రాణాలను పణంగా పెట్టి పాదయాత్ర చేస్తున్నారు ఈ పాదయాత్ర చేస్తున్న ఆంజనేయస్వామికి, గీతామాతకు తినడానికి, ఖర్చులకు ఉండడానికి సౌకర్యం కల్పించాలని దాతల సహాయం కోరారు ఆంజనేయులు గురుస్వామికి




మీయొక్క సహాయ సహకారాలు కావాలని వారు కోరుతున్నారు సహాయం చేదల్చిన వారు ఆంజనేయులు గురు స్వామి ఫోన్ నెంబర్ కు 9110733612 ఫోన్ పే చేసి ఆ దేవుని కృపకు పాత్రులు కాగలరని ఆంజనేయులు గురుస్వామి కోరుతున్నారు.

### ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ లోక కళ్యాణం కోసం మహాపాదయాత్రకు శ్రీకారం చుట్టారు ఓ గురు స్వామి.. హైదరాబాద్ కు చెందిన ఆంజనేయులు గురు స్వామి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం శ్రీశైలం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 18 శక్తి పీఠాలను పాదయాత్ర ద్వారా దర్శించాలని సంకల్పించారు. అక్టోబర్ 2025 26న ఈ పాదయాత్రను ప్రారంభించారు శ్రీశైల పుణ్యక్షేత్రం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర 20,000 కిలోమీటర్ల వరకు కొనసాగుతుంది. ఇప్పటివరకు 5000 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు శ్రీశైలం, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పాదయాత్ర చేశారు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ లో పాదయాత్ర కొనసాగుతుంది. ఒరిస్సా మీదుగా అస్సాం కోల్కత్తా,బీహార్, ఉత్తర్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్,జమ్మూ కాశ్మీర్,శ్రీలంక తదర ప్రదేశాలు పాదయాత్ర చేసి మొత్తం 18 శక్తి పీఠాలు దర్శించుకుని మళ్ళీ శ్రీశైలానికి వచ్చి భ్రమరాంబ మల్లికార్జున స్వామినీ దర్శించుకుని పాదయాత్ర విరమించనున్నారు ప్రతిరోజు సుమారు 50 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నారు పాదయాత్ర సమయంలో స్థానికంగా పెట్రోల్ బంకులు ఆలయాల్లో బసచేస్తూ ముందుకు సాగుతున్నారు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఓర్చుకుంటూ మహా పాదయాత్ర పూర్తి చేయడమే లక్ష్యంగా శక్తిపీఠాల్లోని అమ్మవార్లను దర్శించుకోవాల నే ఆకాంక్షతో అన్నింటికీ ఓర్చుకొని ముందుకు సాగుతున్నారు 2026 మే నెల చివరి వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుంది ఆంజనేయ స్వామితో పాటు శ్రీశైలం నుంచి బెంగళూరుకు చెందిన ఓ మాతాజి సైతం పాదయాత్రలో కొనసాగుతుంది మంచి ఆలోచనతో లోక కళ్యాణం కోసం పాదయాత్ర చేపడుతున్న ఆంజనేయులు గురు స్వామికి సహకరించాలని పలువురు కోరుతున్నారు. ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టడం జరుగుతుందని తెలిపారు తమ యాత్ర విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



గురుకుల మైదానంలో క్రీడా పోటీలను ప్రారంభించిన సింగిరెడ్డి రాంరెడ్డి.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ సర్కిల్ ) జనవరి 05 ( ప్రభాత ఉదయం ):- స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగినప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. సోమవారం స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకల్లో భాగంగా జనవరి 5 నుండి 12 వరకు జిహెచ్ఎంసి ఘట్కేసర్ సర్కిల్ గ్రేటర్ మున్సిపాలిటీ ఉప్పల్ డివిజన్ లో విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందజయంతి సందర్భంగా గురుకుల కళాశాల మైదానంలో క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిరెడ్డి రాంరెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళి పావని జంగయ్య యాదవులు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్, క్యారమ్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగినచో అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడా రంగాల్లో రాణించేందుకు గురుకుల కళాశాల ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని చెప్పారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వినియోగించుకొని విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు వి హనుమాన్, బచ్చు నగేష్ కుమార్, సోమసాని రమేష్, మారం లక్ష్మారెడ్డి, కొమ్మిడి శివప్రదీప్ రెడ్డి, విక్రాంత్ రెడ్డి గుండ్ల రామతీర్థ, సారా శ్రీనివాస్ గౌడ్, రేసు లక్ష్మారెడ్డి, కేశపట్నం ఆంజనేయులు, పంతులు వీరేశం, చుక్కల రవిశంకర్,ఓం ప్రకాష్, అంకం చందు, పల్లేశివ విద్యార్థులు వీటిలో గురుకుల్ కాలేజ్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పాత మల్లాపూర్‌లో సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్లాపూర్ డివిజన్ ) జనవరి 05 ( ప్రభాత ఉదయం ):- పాత మల్లాపూర్ లో నెలకొన్న సమస్యలకు త్వరలోనే పరిష్కారం మార్గం చూపిస్తానని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పాత మల్లాపూర్ లోని బీసీ కాలనీ, మైనారిటీ బస్తీలో 22 లక్షల రూపాయలతో డ్రైనేజి లైను పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు సంయుక్తంగా భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే పాత మల్లాపూర్ లోని పలు బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాత మల్లాపూర్ లో నెలకొన్న సమస్యలకు త్వరలోనే పరిష్కార మార్గం చూపిస్తానని అన్నారు. నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని దశల వారిగా పనులు చేపట్టి పరిష్కరిస్తానని పాత మల్లాపూర్ వాసులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక నాయకులు, బస్తి వాసులు, ఎస్వీ శివకుమార్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, కటర్ల భాస్కర్, తండా వాసుగౌడ్, నెలట్ల శ్రీనివాస్ గౌడ్, ఉస్మాన్, అల్లాడి కృష్ణయాదవ్, ఉమ రాణి, పావని, గణేష్, గడ్డం కృష్ణ, రాపోలు శ్రీనివాస్, రాజేష్ గౌడ్, నరహరి గౌడ్, శ్రీశైలం, రఘు, అశు, సాబేర్ అలీ, లక్ష్మణ్, అంజద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ విడుదల చేసిన గీతాంజలి రోబోటిక్ స్కూల్ యాజమాన్యం

## గీతాంజలి రోబోటిక్ స్కూల్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

పటాన్ చెరు, జనవరి 5 నమస్తే ఉదయం): నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఇస్నాపూర్ గీతాంజలి రోబోటిక్ పాఠశాలలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరి మాట్లాడుతూ క్యాలెండర్ విద్యార్థులలో సమయపాలన, క్రమశిక్షణ, లక్ష్య సాధనలో మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు. నూతన సంవత్సరం విద్యార్థులలో కొత్త ఆశలు చిగురించేలా, కొత్త లక్ష్యాలను, నిర్దేశించుకొనేలా, ఉత్తమ భవిష్యత్తుకు పునాది వేసుకునేలా సాగాలని క్యాలెండర్ ఆవిష్కరించిన పాఠశాలల నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వాహకులు కొత్వాల్ హరికృష్ణా రెడ్డి, గ్లోరియస్ గ్రూపు పాఠశాలల నిర్వాహకులు గోరు సింహాచలం, పాఠశాల ఉపాధ్యాయినిలు, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733